శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త



## అపుస్మా ఆధ్వర్యంలో ఘనంగా ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమం



**నెల్లూరు,సెప్టెంబరు14 ప్రభాతవార్త-విద్య** అపుస్మా నెల్లూరు నగర కమిటి ఆధ ్వర్యంలో శనివారం నగరంలోని స్దానిక టౌన్‌హాల్(పురమందిరం)లో ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమం, అవార్డుల ప్రధానోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, అపుస్మా రాష్ట్ర అధ్యక్షులు, పశ్చిమరాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎంవి.రామచంద్రారెడ్డిలు పాల్గొని డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్ర పఠానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతు నెల్లూరు నగరంలో ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించుకోవటం చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రయివేట్, బడ్జెట్ పాఠశాలల నిర్వహణ, సమస్యల పరిష్కారానికి అపుస్మా చేస్తున్న కృషి అభినందనీయమని కొనియాడారు. ఉపాధ్యా యుల సంక్షేమానికి, వారిలోని ప్రతిభను మరింత మెరుగుపరిచేందుకు అపుస్మా నాయకత్వం చేపడుత్ను కార్యక్రమాలు స్ఫూర్తిదాయకమన్నారు. అపుస్మా ఆర్గనైజేషన్‌గా ఉంటూ అన్నీ పాఠశాలలను ఒకే తాటిపైకి తీసుకువచ్చి అసాధ్యాన్ని సుసాధ్యం చేయటం గర్వకారణమన్నారు. అలాగే ప్రభుత్వంతో చర్చించి ప్రయివేట్ ఉపాధ్యాయులకు ఆరోగ్యభీమా కార్డులు, నివాస స్థలాలు, మంజూరు చేసేలా చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం అపుస్మా రాష్ట్ర నాయకులు నేతాజీ సుబ్బారెడ్డి, జిల్లా అధ్యక్షులు నేలనూతల శ్రీధర్‌లు మాట్లాడుతు ఫలితాల సాదనలో ఉత్తమంగా నిలిచిన వారిని నేడు సత్కరించుకోవటం సంతోషంగా ఉందన్నారు. జిల్లా వ్యాప్తంగా తాము ఈ కార్యక్రామలను నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవతం చేసేందుకు కృషిచేసిన అందరికి వారు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఉత్తమ ఉపాధ్యాయులకు శాలువాలు కప్పి గజమాలలతో ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్దులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను విశేషంగా ఆటక్ట కున్నాయి. ఈ కార్యక్రమంలో అపుస్మా నగర అధ్యక్షులు టి.వెంకటేశ ్వర్లు రెడ్డి, కార్యదర్శి రమేష్‌బాబు, కోశాధికారి కే.అభిషేక్‌రెడ్డి, ఉపాధ్యక్షులు కె.హరనాద్, సహాయ కార్యదర్శి బాలకృష్ణ, ఈసీ సభ్యులు శ్రీరాములు రెడ్డి, పివి.ధామస్, సిల్వస్కూల్ మల్లిఖార్జునరెడ్డి, శ్రీ సాయి మహావిద్యాలయ చైర్మన్ టి.నారాయణ, అవెన్యూ ఇంటర్నేషనల్ పాఠశాల డైరెక్టర్ పి.కృష్ణచైతన్య, రామ్మెహన్, విద్యోదయ పాఠశాల చైర్మన్ వెంకటాద్రి,నెహ్రూనికేతన్ చైర్మన్ కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు. తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నారాయణ విద్యాసంస్దల సక్సెస్‌మీట్ : 2024



**నెల్లూరు,సెప్టెంబరు14 ప్రభాతవార్త-విద్య** నారాయణ విద్యాసంస్దల సక్సెస్ మీట్-2024ను శనివారం నగరంలోని స్దానిక హరనాధపురంలోని నారాయణ ఇంజనీరింగ్ కళాశాల ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్య క్రమంలో ముఖ్యఅతిధులుగా విద్యాసంస్దల జిఎం వేమిరెడ్డి విజయభాస్కం రెడ్డి, నారాయణ వైద్యకళాశాల, నారాయణ ఇంజనీరింగ్ కళాశాలల ప్రిన్సిపాల్స్ పాల్గొని మాట్లాడారు. పోటీ పరీక్షలు ఏవైనా తమ సంస్ద విద్యార్దులే నెంబర్1గా నిలుస్తున్నార న్నారు. సంక్షోబాలను మెట్లగా చేసుకుని విద్యార్దులు క్రమశిక్షణతో రాణించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కోరారు. అనంతరం జేఈఈ మెయిన్స్ పరీక్షల్లో 300కి 300 మార్కులు సాదించిన ఎస్‌కే సూరజ్‌కు రూ. 5లక్షలు, జాతీయస్దాయి నీట్ పరీక్షల్లో 720 మార్కులకు గానూ 715 మార్కులు సాధించిన సందీప్‌చౌదరికి రూ.5లక్షల నగదు భహుమతిని అందించటంతోపాటూ జాతీయస్దాయి పోటీ పరీక్షల్లో ఉత్తమంగా నిలిచిన విద్యార్దులను సత్కరించారు. జూనయిర్ కాలేజీస్ కోర్ డీన్ జయకుమార్, వర్ద్దని, డిజిఎం మధుసూధన్ రెడ్డి, మహేష్, డీన్లు, ఏజిఎంలు, ప్రిన్సిపాల్స్, అద్యాపకులు, అద్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వడ్డెపాలెంలో ఎమ్మెల్యే ఇంటూరి పూజలు



**వలేటివారిపాలెం సెప్టెంబరు 14, ప్రభాతవార్త** వలేటివారిపాలెం వడ్డెపాలెంలో శ్రీ సీతా రామలు కళ్యాణమహోత్సవం నిర్వహించా రు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. శ్రీసీతారామలువారి విగ్రహాలకుప్రత్యేక పూజ లు చేశారు. ఈ సందర ్భంగా ఆయనకు కాల నీవాసులు ఘనంగాస్వాగతించారు. సన్మానిం చారు. ఎమ్మెల్యే సైతం పేరుపేరునా గ్రామ స్తుల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. తెదేపా మండల అధ్యక్షుడు మాదాల లక్ష్మినరసింహం ,గ్రామ పెద్దలు వలేటి మధు, పరిటాల బాస్కరరావు,కాకుమాని మాల్యాద్రి,మన్నం మాధవరావు,కాకుమాని హర్ష కాలనీ వాసులుఇర్ల లక్ష్మినారాయణ,మాజీ వైస్ ప్రసిడెంటు బత్తుల సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్దాయి విశిష్ట సేవా విద్యాపురస్కారంకు నాగేశ్వరరావు ఎంపిక



**కలువాయి సెప్టెంబర్ 14 ప్రభాతవార్త** చేయూత స్వచ్చంధ సంస్ద కాకినాడ వారి రాష్ట్ర స్దాయి విశిష్ట సేవా విద్యా పురస్కారం మండలంలో విద్యాశాఖలో పనిచేస్తున్న క్లష్టర్ రిజర్వ్ మొబైల్ టీచర్ తుమ్మల నాగేశ్వరరావు ఎంపికైయ్యారు. శనివారం సూర్యా కళామందిర్ కాకినాడలో జరిగిన 7 వ వార్షికోత్సవ సమావేశంలో అధికారులు ప్రజాప్రతినిధులు నాగేశ్వరరావును ఘనంగా సన్మానించి సత్కరించారు. విద్యాశాఖలో చేస్తున్న సేవలకు కృషికి ఈ పురస్కారం అందినట్లు నాగేశ్వరరావు తెలిపారు.రాష్ట్ర వ్యాప్తంగా 13 మంది ఎంపికకాగా అందులో నెల్లూరుకి జిల్లాకు సంబందించి తుమ్మల నాగేశ్వరరావు ఒకరు కావడం విశేషం. ఈ సందర్భంగా సహచర ఉద్యోగులు నాగేశ్వరరావును అభినందించారు.

## 9 వందల మంది నిరుద్యోగులకు నియామక పత్రాలు ఇవ్వడం ఒక చరిత్ర

### ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డికి ధన్యవాదాలు తెలిపిన ఎంపిపి మన్నెపల్లి శ్రీనివాసులు



**బుచ్చి సెప్టెంబర్ 14 ప్రభాతవార్త** ఒకే వేదికపైన 9 వందల మంది నిరుద్యోగ యువతకు పలు కంపెనీలలో ఉద్యోగ నియామక పత్రాలు అందజేసిన ఘనత కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డికి దక్కిందని బుచ్చిరెడ్డిపాళెం ఎంపిపి మన్నెపల్లి శ్రీనివాసులు ప్రశంసించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు విపిఆర్ ఫంక్షన్ హాల్ జరిగిన ఉద్యోగ మేళాలలో ఒకే సారి 9 వందల మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇస్తు నియామక పత్రాలు అందజేయడం కోవూరు చరిత్రిలో ఒక సువర్ణ అధ్యాయమని ఆయన కొనియాడారు. ఎమ్మెల్యే చెప్పిన దానికన్నా ఎక్కువగా చేస్తున్నారని ఆయన ప్రశంసించారు. అలాగే క్యాన్సర్ పరీక్షల నిమిత్తం బస్సును ఏర్పాటు చేసిన నియోజకర్గం మొత్తం తిప్పుతు ప్రజలకు పరీక్షలు చేయడం ప్రశంసనీయమని అన్నారు. ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి,ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి నాయకత్వంలో కోవూరు నియోజకర్గం భవిష్యత్తులో మరింత అభివృద్ది చెందుతుందని ఆయన దీమా వ్యక్తం చేశారు.

## వైభవంగా పల్లకి సేవ



**కోవూరు, సెప్టెంబరు 14 ప్రభాతవార్త :** కోవూరులోని గాంధీ పార్కు సెంటర్‌లో వెలసి ఉన్న శ్రీ కోదండరామ స్వామి దేవస్థానంలో శనివారం
**ప్రాత:** కాలమునే స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు శ్రీకాంతాచార్యుల ఆధ్వర్యంలో అభిషేక పూజలను సాంప్రదాయబద్దంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం స్వామివారికి పల్లకి సేవ కార్యక్రమాన్ని కన్నులపండువగా నిర్వహించారు. చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు అధికంగా పాల్గొన్నారు.

## కోవూరు నియోజకవర్గాన్ని ఇండస్ట్రియల్ హబ్‌గా మారుస్తాం

### కోవూరు యువత కోసం జాబ్ మేళా నిరంతర ప్రక్రియ





**కోవూరు, సెప్టెంబరు 14 ప్రభాతవార్త :** కోవూరు నియోజకవర్గ యువతకు ఉపాధి అవకాశం కల్పించడమే ప్రధాన లక్ష్యమని నిరుద్యోగ యువతీ యువకుల కోసం జాబ్ మేళా నిరంతర ప్రక్రియగా చేపడతామని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. నెల్లూరు జిల్లాలోని వీపీఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో శనివారం నిర్వహించిన మెగా జాబ్‌మేళా కార్యక్రమం సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఎన్నికల ప్రచారం సందర్భంగా నా వెంట నడిచి తొలి ఓటు తనకే వేసి తన విజయానికి కృషి చేసిన యువతకు అండగా ఉండాలనే ఉద్దేశంతోనే ఈ జాబ్‌మేళా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం తాము నిర్వహించిన ఈ జాబ్‌మేళాకు ఆశించిన దాని కన్నా ఎక్కువ మంది రావడం నిరుద్యోగ సమస్య తీవ్రతకు అద్దం పడుతుందన్నారు. ఇందుకు ప్రధాన కారణం గత ప్రభుత్వం నిరుద్యోగుల పట్ల ఆశించిన మేర చొరవ చూపకపోవడమే అన్నారు. జాబ్ మేళాలో ఉద్యోగ అవకాశాలు రాని వారు నిరుత్సాహపడాల్సిన అవసరం లేదని , వీపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ జాబ్ మేళా ప్రక్రియ నిరంతరం కొనసాగించేలా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఒప్పించి కోవూరు ప్రాంతాన్ని పారిశ్రామిక హబ్‌గా మార్చేలా తగు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ జాబ్‌మేళాలో 38 కంపెనీలు ప్రాతినిధ్యం కూడా వహించాయని, వీపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతీ యువకుల కోసం స్కిల్ సెంటర్‌ను కూడా ఏర్పాటు చేసేలా ప్రత్యేక దృష్టి పెడతామన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు సంక్షేమాభివృద్ధికి నిరంతరం పాటు పడుతూనే ఉన్నారన్నారు. వీపీఆర్ ఫౌండేషన్ ద్వారా పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి , తాను ఉడతాభక్తిగా ఈ జాబ్‌మేళాను నిర్వహించడం జరిగిందన్నారు. ప్రస్తుతం ఈ జాబ్‌మేళాలో అవ కాశం రాని నిరుద్యోగులకు అవసరమైన శిక్షణ కూడా అందించేలా చర్యలు తీసుకుంటామన్నారు. జాబ్‌మేళా కన్సల్టెంట్ సీఈవో అనూష్, శ్రీసిటీ సీఈవో శ్రీనివాసులురెడ్డి, టాటా స్పైక్ ప్రతినిధి గణేష్, టెక్ మహేంద్ర హెచ్‌ఆర్ జగన్, ట్యాగ్ ప్రతినిధి మణికంఠ తదితరులు ఉన్నారు.

## కావలికి గుర్తింపు తెచ్చిన విద్యాప్రదాత డాక్టర్ దొడ్ల రామచంద్రారెడ్డి

### కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి





**కావలి, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త** విశ్వోదయ విద్యాసంస్థల వ్యవస్థాపకులు డాక్టర్ దొడ్ల రామచంద్రారెడ్డి కావలికి గుర్తింపుతెచ్చి విద్యాప్రదాతగా ప్రజల హృదయాల్లో చెరగని ముద్రవేసుకున్నారని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి కొనియాడారు. కావలి పట్టణ ఉదయగిరిరోడ్డులోని విశ్వోదయ ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం జరిగిన విశ్వోత్సవ వేడుకల్లో కావలి ఎమ్మెల్యే దగుమాటి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. డాక్టర్ దొడ్లరామచంద్రరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఏర్పాటు చేసిన స్టాల్స్ ప్రారంభించారు. ప్రతి స్టాల్‌ను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడారు. 75 సంవత్సరాలుగా విశ్వోదయ విద్యాసంస్థలను నిర్వహించడం ఎంతైనా అభినందనీయమన్నారు. విశ్వోదయ కళాశాలల్లో చదివిన వారికి మంచి గుర్తింపు, పట్టుదల ఉంటుందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలో విశ్వోదయ విద్యాసంస్థలకు ఒక ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. డాక్టర్ దొడ్ల రామచంద్రారెడ్డి విద్యావ్యాప్తికి వేసిన బీజం మహావృక్షమై అందరికి విద్యను అందించే సంస్థగా అవతరించడం జరిగిందన్నారు. ఎన్నో దెబ్బలు తగిలితేనే రాయి శిల్పంగా మారుతుందన్నారు. ఈ విద్యాసంస్థలు ఎన్నో ఆటుపోట్లకు గురైనా మొక్కవోని ధైర్యంతో ముందుకు నడుస్తున్నాయని తెలిపారు. లక్షలాది మందికి విజ్ఞానాన్ని అందించిన సంస్థలు విశ్వోదయ విద్యాసంస్థలు అని కొనియాడారు. విద్యాపరంగా కావలికింత పేరు వచ్చిందంటే డాక్టర్ దొడ్ల రామచంద్రారెడ్డి చలువేనన్నారు. పేదవారికి విద్యను అందించాలన్న సంకల్పంతో విశ్వోదయ విద్యాసంస్థలు స్థాపించడం జరిగిందన్నారు. విశ్వోదయ విద్యాసంస్థల్లో ఇచ్చే సర్టిఫికెట్‌కు ఉన్న విలువ మరెక్కడ లేదని తెలిపారు. పేద విద్యార్థుల కోసం నిరంతరం శ్రమిస్తున్న బాధ్యులను అభినందిస్తున్నానన్నారు. ఇంజనీరింగ్ కళాశాలల్లో విద్యార్థులు అంకితభావంతో, చిత్తశుద్ధితో విద్యనభ్యసించి అనుకున్న లక్ష్యాలను అధిరోహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డికి జ్ఞాపికను అందచేసి దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. విశ్వోదయ విద్యాసంస్థల రెక్టార్ దొడ్ల వినయ్‌కుమార్‌రెడ్డి, విశ్వోదయ టెక్నికల్ ఎడ్యుకేషన్ బాధ్యులు దొడ్ల విద్యాధర్‌కుమార్‌రెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ శేషయ్య, టిడిపి లీగల్ సెల్ కావలి నియోజకవర్గ కన్వీనర్ గుంటుపల్లి రాజ్‌కుమార్ చౌదరి, మాజీ మున్సిపల్ ఛైర్మన్ పోతుగంటి అలేఖ్య, టిడిపి నేతలు తటవర్తి వాసు, జ్యోతిబాబురావు, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితుల కోసం నియోజకవర్గ ఉపాధ్యాయ సంఘం రూ.2.25 లక్షల విరాళం





**కందుకూరు, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త** విజయవాడ వరద బాధితులకు సహాయం అందించేందుకు కందుకూరు డివిజన్ టీచర్స్ గ్రూప్ ముందుకొచ్చింది. గ్రూప్ సభ్యులైన పలువురు ప్రభుత్వ ఉపాధ్యాయులతో పాటు, ఇతర ప్రభుత్వ ఉద్యోగులు కలిసి రూ.2.25 లక్షల రూపాయల విరాళాన్ని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకి శనివారం చెక్కు రూపంలో అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వరద బాధితుల కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పిలుపు మేరకు ఎంతో మంది విరాళాలు ఇస్తున్నారని అన్నారు. వరద బాధితులు త్వరగా కోలుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎంతో శ్రమిస్తోందని చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగులు, రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుంచి తరలివచ్చిన వివిధ శాఖల ఉద్యోగులు, కార్మికులు, స్వచ్ఛంద సంస్థలు రేయింబవళ్లు ఎంతో కష్టపడి బాధితులకు సేవలు అందించారని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాలతో మంత్రులు, ఎమ్మెల్యేలు అందరూ క్షేత్రస్థాయిలో ఉండి ప్రజలకు అండగా నిలిచామని తెలిపారు. బాధితులకు బాసటగా నిలిచేందుకు ప్రతి ఒక్కరూ తమకు తోచినంతలో సహాయం చేయాలని నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. తోటి వారి కోసం మనం ఎంత సేవ చేస్తే, దేవుడు కూడా మనకు మేలు చేస్తాడని అన్నారు. ఈ సందర్భంగా విరాళం అందజేసిన ప్రభుత్వ ఉద్యోగులకు ఎమ్మెల్యే నాగేశ్వరరావు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తల్లపనేని శ్రీను, దామా కొండపనాయుడు, ఏలూరి చిన్న బ్రహ్మయ్య, ఆరెబోయిన వెంకటేశ్వర్లు, గొర్రెపాటి మధు, వలేటి రవి, ఉన్నం వెంకటరావు, పాలకీర్తి వెంకయ్య, వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగి దామా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ముమ్మాటికి జగన్ మేడ్ మిస్టేక్



**నెల్లూరు, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త-వైద్యం** జగన్ అండ్ కో చేసిన దోపిడి వల్లే ఇంత వరద బీభత్సానికి దారి తీసిందని ఇది ముమ్మాటికి జగన్ మేనేజ్ చేసిన తప్పిదమేనని తెలుగుదేశం పార్టీ సర్వేపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఆరోపించారు. శనివారం నగరంలోని తెలుగుదేశం పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొన్న కురిసిన భారీ వర్షాలకు ఏలేరు రిజర్వాయర్‌కు భారీగా వరద పోటెత్తి పొలాలు ముంపుకు గురయ్యాయని, చింతపల్లి,వై.రామవరం, కేడిపేట ప్రాంతాల్లో ఒక్క రోజు కురిసిన 15 సెం.మీ వర్షంతో ఉహించని స్థాయిలో వరద వచ్చిందన్నారు. 47 వేల క్యూసెక్కుల వరద ప్రవాహంతో పంటలు మునిగి రైతులు నష్టపోయారని మంత్రులు, అధికారులు అప్రమత్తంగా వ్యవహారించడంతో పాటు ప్రత్యేక పర్యవేక్షణ ద్వారా ప్రజలకు ముప్పు లేకుండా కాపాడారు. 2003లో 42 వేల క్యూసెక్కుల ప్రవాహానికి ఏలేరు రిజర్వాయర్ కింద పొలాలు మొత్తం మునిగిపోయాయని, 2020లో జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో 17 వేల క్యూసెక్కుల ప్రవాహానికి కాకినాడ వరకు మునిగిపోయిందని ఇప్పుడు 47 వేల క్యూసెక్కుల ప్రవాహం వచ్చినా నష్టపరిధిని తగ్గించడంలో ప్రభుత్వం చాలా వరకు సఫలమైందని వరద బాధితులను పరామర్శించేందుకు జగన్‌మోహన్‌రెడ్డి టపాసులు, కాల్చుకుంటూ ముద్దులు పెట్టుకుంటూ చేతులూవుకుంటూ వెళ్ళడం హాస్యాస్పదం ఉందన్నారు. వైసీపీ హయాంలో రివర్స్ టెండరింగ్ పేరుతో కాలువ ఆధునీకరణ పనులను మూలనపెట్టేశారని విమర్శించాడు. ఐదేళ్ల పాలనలో ఆ కాలువ పనుల జోలికే పోలేదు. ఇదే జగన్‌మోహన్‌రెడ్డి చేసిన మిస్టేక్ అన్నారు. తాడేపల్లి ప్యాలెస్‌లో కూర్చుని రాజకీయం చేసే జగన్‌మోహన్‌రెడ్డికి క్యూసెక్, టీఎంసీ, ఇన్‌ఫ్లో, అవుట్ ఫ్లోకు తేడా తెలియదు. వరద బాధితులను పరామర్శించడం కూడా చేతకాని వ్యక్తి జగన్‌మోహన్‌రెడ్డి అని విమర్శించారు. దోచుకునే అవకాశం లేకుండా పోయిందని కుట్రపూరిత రాజకీయాలు మొదలుపెట్టాడు. ప్రజలు వైసీపీని 11 సీట్లకు పరిమితం చేసి, కూటమికి 164 సీట్లు ఇస్తే ఆయనకు రాష్ట్రపతి పాలన కావాలంటూ అర్జెంట్‌గా ఆయన సీఎం సీటులో కూర్చోవాలని కలలు కంటూ కుట్రపూరితంగా వ్యవహారిస్తున్నాడని వెల్లడించారు. 2019-24 మధ్య అదే స్థాయిలో పనులు జరగాలంటే పెరిగిన ఎస్‌ఎస్‌ఆర్ ధరల ప్రకారం రూ.80వేల కోట్లు ఖర్చు పెట్టాలని, కానీ వైసీపీ ప్రభుత్వం ఖర్చు పెట్టింది కేవలం రూ.20వేల కోట్లే, ఆ నిధుల విషయంలో కూడా కోస్తా ప్రాంతాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేశారన్నారు. పెద్దిరెడ్డి, చిన్నరెడ్డితో పాటు ఆ రెడ్డి ఈ రెడ్డిల ప్రయోజనాల కోసం వాళ్లు కోరిన జిల్లాల్లో వారికే ఇచ్చి ఆ నిధులను కూడా రైతులకు ఉపయోగపడకుండా చేశారని తెలిపారు. ఏలూరు రిజర్వాయర్‌పై నిరంతరం పర్యవేక్షణ జరిపి నష్టనివారణ చేసిన ఇంజనీరింగ్ అధికారులను అభినందించాల్సింది పోయి విమర్శించడం ఆయన నైజానికి నిదర్శమని అన్నారు. ఇన్ని దుర్మార్గాలు చేసిన జగన్‌మోహన్‌రెడ్డి ఇప్పుడు మా నాయకుడు నారా చంద్రబాబు నాయుడిపై విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. విజయవాడకు వెళ్లి చంద్రబాబునాయుడిపై ఆరోపణలు చేస్తాడు.. ఏలేరుకు పోయి కూడా చంద్రబాబునాయుడినే తిడతాడు. ఉహించని వరదలతో రెండు రాష్ట్రాలు మునిగిపోతే కామన్ సెన్స్ లేకుండా జగన్‌మోహన్‌రెడ్డి వ్యవహారించడం దురదృష్టకరమని అన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి ధోరణి చూసి ఆయనను మాడ్ అనాలో.. సైకో అనాలో అర్ధం కాని పరిస్థితి నెలకొంది. పిచ్చి ముదిరి పాకాన పడటంతోనే ఇలా ఇష్టమొచ్చినట్లు వ్యవహారిస్తున్నాడు. వరదల సమయంలో ప్రజలకు అండగా నిలవడంతో చంద్రబాబునాయుడు రోల్ మోడల్‌గా నిలిచారని ఈ దేశమంతా చర్చించుకుంటోందని సోమిరెడ్డి అన్నారు. బురద, వరద ప్రవాహాన్ని సైతం లెక్కచేయకుండా పడవలు, జేసీబీల్లో తిరుగుతూ పది రోజుల పాటు ప్రజల మధ్యే ఉన్నారు. సీఎం నుంచి కింది స్తాయి సిబ్బంది వరకు అవిశ్రాంతంగా పని చేస్తున్నారని తెలియజేశారు. మంత్రులు, ఎమ్మెల్యేలు రోజుల తరబడి పొర్లుకట్టలపైనే ఉండి నష్టనివారణ చర్యలు చేపట్టారు. ఐదేళ్లు తాడేపల్లి ప్యాలెస్‌ను వదిలి బయటకు రాని జగన్‌మోహన్‌రెడ్డి 13 కేసులతో లక్షల కోట్లు దోచుకోవడంలో రోల్ మోడల్‌గా నిలిచాడని అన్నారు. వరద బాధితలకు రూ.కోటి విరాళం ఇచ్చానని ఆయన గొప్పలకు పోతున్నాడు, దేశంలో అత్యంత ధనవంతులుగా రెండు రాజకీయ కుటుంబాలు ఉంటే వారిలో ఒకరు ఈ జగన్‌మోహన్‌రెడ్డి అని అన్నారు. ప్రజాధనం దోచుకుని రూ.3.5 లక్షల కోట్ల ఆస్తులు పోగేసుకున్న జగన్‌మోహన్‌రెడ్డి కష్టాల్లో ఉన్న ప్రజలను ఆదుకోవడానికి రూ.కోటి మాత్రమే ఇస్తాననడం విడ్డూరంగా ఉందన్నారు.

## నేత్రదానం చేయండి మళ్ళి జీవించండి

**కలువాయి సెప్టెంబర్ 14 ప్రభాతవార్త** నేత్రదానం చేసి మరలా జీవించే విధంగా అందరు అవగాహన కలిగి నేత్రదానంకు ముందుకు రావాలని కలువాయి రెడ్‌క్రాస్ సబ్‌బ్రాంచ్ చైర్మన్ పెంచలపుల్లయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.నేడు కలువాయిలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపం నందు నేత్రదానంపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈకార్యక్రమానికి నెల్లూరు ప్రభుత్వ వైద్యశాల కంటి వైద్యులుశైలజా రానున్నట్లు తెలిపారు. మరణించిన తరువాత మన కళ్ళు దానం చేయడం వల్ల మరోకరికి కొత్త వెలుగులు నింపుతాయనే సదుద్దేశంతో మండలంలో నేత్రదానం కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు వారు తెలిపారు. రక్తదానం ద్వారా జిల్లా స్థాయిలో గుర్తింపు తెచ్చిన కలువాయి మండలానికి అదే స్థాయిలో నేత్రదాన కార్యక్రమానికి అందరు అవగాహన కలిగి ముందుకు రావాలని వారు కోరారు.

## చేజర్ల పరామర్శలు



**కోవూరు, సెప్టెంబరు 14 ప్రభాతవార్త :** కోవూరు టీడీపీ సీనియర్ నాయకులు డాక్టర్ బాల రవి తండ్రి బాల రామయ్య ఇటీవల మృతిచెందారు. ఈ మేరకు శనివారం వారి కుటుంబ సభ్యులను జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లురెడ్డి పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు తన సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా రామయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు విజయ్, మురళీకృష్ణారెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యులు రామారావు, తదితరులు ఉన్నారు.

## పోలినేనిపాలెంలో సీపీఎం నేతకు నివాళులు



**వలేటివారిపాలెం సెప్టెంబరు 14, ప్రభాతవార్త** మండలంలోని పోలినేనిపాలెంలో ఇటీవల మృతిచెందిన సీపీఎం అగ్రనేత సీతారాం ఏచూరికి సంస్కరణ సభ నిర్వహించారు.ఆయన చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించారు.మండల కార్యదర్శి మాదాల రమణయ్య అద్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సీపీఎం మండల ఇన్‌చార్జ్ జీవీబీ కుమార్ మాట్లాడుతూ దోపిడీకి గురయ్యే ప్రజల సంక్షేమానికి ఏచూరి తన జీవితాన్నే ధారపోశారన్నారు.విద్యార్ది దశనుంచి ఆయన పార్లమెంటు సభ్యునిగా, సీపీఎం అఖిలభారతప్రధాన కార్యదర్శిగా మూడు దశాబ్దాలపాటు బడుగు,బలహీనవర్గాల ప్రజల కోసం తన గళాన్ని సమర్దవంతంగా వినిపించిన నేతగా ఏచూరిని అభివర్ణించారు.మాదాల రమణయ్య మాట్లాడుతూ అంతర్జాతీయంగా సోషలిజాన్ని పరిరక్షించెందకు, సైద్దాంతిక పోరాటాన్నినిర్వహించిన యోధుడన్నారు.ఆయన నాయకత్వం ప్రపంచానికే ఆదర్శమన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఎం,కేవీపీఎస్ నేతలు గుండ్లతోటి మాధవమూర్తి , దువ్వూరి జాన్,మానికొండ కొండయ్య, డేగా మాలకొండయ్య, దేవరాల నరసింహరావు,చింతలపూడి శ్రీను, వీరబద్రుని వెంటకనరసింహం తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఎస్ఆర్‌లో ఇంజనీర్స్‌డే




**బిట్రగుంట, సెప్టంబర్14,ప్రభాతవార్త:** బోగోలు మండలం కడనూతలలోని ఆర్ఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం మోక్షగుండం విశ్వేశ్వ రయ్య జయంతిని పురష్కరించుకొని ఇంజనీర్స్‌డేని నిర్వహించినట్లు కళాశాల వైస్ ప్రిన్సిపాల్ సునీల్‌రెడ్డి,డైరెక్టర్ రాజారెడ్డిలు తెలిపారు.ఈసం దర్బంగ గండిపాళెం సబ్‌డివిజన్‌లో డిఇగ పనిచేస్తున్న చంద్రమౌళిని సన్మానించారు.అంతకుముందు స్వర్గీయ మోక్షగుండం విశ్వేశ్వరయ్య చిత్రపాటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.సన్మాన గ్రహీత మరియు కళాశాల డైరెక్టర్ రాజారెడ్డి మాట్లాడుతు విశ్వేశ్వరయ్య జాతికి చేసిన సేవలుగూర్చి విద్యార్దిని విద్యార్దులకు వివరించారు.ఈకార్యక్రమంలో కళాశాల ఎఒ ఆర్‌వి రమణారెడ్డి,అన్ని విభాగాల అధిపతులు పాల్గొన్నారు

## శ్రీప్రసన్న వేంకటేశ్వరస్వామి దేవస్థానానికి బారీ విరాళం



**బిట్రగుంట,సెప్టంబర్14,ప్రభాతవార్త:** బోగోలు మండలం కొండబిట్రగుంటలోని శ్రీప్రసన్న వేంకటేశ్వరస్వామి దేవస్తానానికి శనివారం వింజమూరు మండలం రావిపాడు గ్రామానికి చెందిన తమ్మినేని సుబ్బానాయుడు ఆయన సోదరుడు తమ్మినేని నాగేశ్వరరావులు ఆలయానికి 9లక్షల50వేలు విలువకలిగిన ఫిక్సిడ్ డిపాజిట్ బాండ్లను ఆలయ ఇఒ అరవ రాధాకృష్ణకు అందజేశారు.అంతకుముందు వారు ఆలయంలో పూజలునిర్వహించిన అనంతరం ఈబాండ్లను ఇఒకు అందజేయగ బారీ విరాళం దేవస్తానానికి అందించిన దాతల్ని అభినందించారు.

## రోడ్డు ప్రమాదం

**వలేటివారిపాలెం సెప్టెంబరు 14, ప్రభాతవార్త** బడేవారిపాలెం మలుపువద్ద శనివారంరోడ్డు ప్రమాదం జరిగింది.సింగరాయకొండ నుంచి శాఖవరం వెళ్తున్న ఆటో మొగిలిచర్లనుంచి కందుకూరు వైపు వస్తున్న స్కూటీ ఢీకొన్నాయి.స్కూటీపై వెళ్తున్న ఇద్దరు మహిళలకు స ్వల్ప గాయాలైనాయి. ఆ సమయంలో వీవీపాలెం వెళ్తున్న ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు క్షతగాత్రులను పరామర్శించారు

# కోనలో వైభవంగా శ్రీ పెనుశిల లక్ష్మీనృసింహుని కళ్యాణోత్సవం





**పెంచలకోన(రాపూరు),సెప్టంబరు14ప్రభాతవార్త :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలోని శ్రీ పెనుశిల లక్ష్మీనృసింహ స్వామి వారి కళ్యాణోత్సవం శనివారం స్వామి వారి ఆస్థానమండపంలో వైభవంగా నిర్వహించారు. ఇందులో బాగంగా తెల్లవారుజామున స్వామి వారి మూలమూర్తికి అభిషేకం,పూలాంగి సేవ,గోపూజ నిర్వహించారు. ఉదయం 10 గంటలకు స్వామి వారి ఆస్థాన మండపంలో స్వామి వారిని ఉభయదేవేరులతో కలసి శోబాయమానంగా ఆలంకరింప చేసిన తదుపరి వేదపండితులు వేదమంత్రోచ్ఛరణల మద్య స్వామి అమ్మవార్ల కళ్యాణం శాస్త్రోక్తంగా నిర్వహించారు. సాయంత్రం స్వామి,అమ్మవార్లను తిరుచ్చిపై వుంచి ఉత్సవం నిర్వహించారు. అనంతరం స్వామి అమ్మవార్లకు సహస్ర దీపాలంకరణ మండపంలో ఊంజల్ సేవ నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని,స్వామి,అమ్మవార్ల కళ్యాణోత్సవాన్ని తిలకించారు. పెద్ద ఎత్తున వచ్చిన భక్తులకు కావలసిన భోజన వసతి ఏర్పాట్లను ఆలయ డిప్యూటీ కమీషనర్ విజయ సాగర్ బాబు,ఇతర సిబ్బంది పర్యవేక్షించగా,స్వామి వారి పూజా కార్యక్రమాలను ఆలయ ప్రధానార్చకులు రామయ్య స్వామి, పెంచలయ్య స్వామి, అర్చక స్వాములు శశి స్వామి, మధు స్వామి, వినోద్ స్వామి, నాగరాజు స్వామి తదితరులు భక్తి శ్రద్దలతో నిర్వహించారు.

# ప్రకృతి వ్యవసాయాన్ని పరిశీలించి రైతు సాధికారత సంస్థ వైస్ ఛైర్మన్



**తూమాయి(రాపూరు),సెప్టంబరు14ప్రభాతవార్త** మండలంలో పకృతి వ్యవసాయం ద్వారా సాగు అవుతున్న పంటలను శనివారం రాష్ట రైతు సాధికారత సంస్థ వైస్ ఛైర్మన్ మరియు ప్రభుత్వ అడ్వైజర్ విజయ కుమార్ పరిశీలించారు. ఇందులో బాగంగా ఆయన గండూరుపల్లి, తూమాయి గ్రామాలలో పర్యటించి ఎపిసిఎన్ఎఫ్ ద్వారా జరుగుతున్న పలు కార్యక్రమాలను సందర్శించారు. గండూరు పల్లి గ్రామంలో వెంకా రెడ్డి నిమ్మ పోలంలో ఏ గ్రేడ్ మోడల్‌లో వివిధ కార్యక్రమాలను పరిశీలించారు. పకృతి వ్యవసాయం ద్వారా పండిస్తున్న నిమ్మ పంటకు కెమికల్ పంటకు తేడాను రైతులు ఆయనకు వివరించారు. నిమ్మ పంటలో వేసిన కంది మరియు ఇతర కూరగాయల పంటలను చూసి ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. తూమాయి గ్రామంలో పకృతి వ్యవసాయ వనరుల కేంద్రంను సందర్శించి ఏమేమి కషాయాలు తయారు చేస్తున్నారో పరిశీలించారు. అంకయ్య పోలంలో ఏటియం మోడల్,పి.సుధాకర్ నిమ్మలో వేసిన పియండీఎస్ ను పరిశీలించారు. పకృతి వ్యవసాయం అనేది తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆదాయం వస్తుందని, భూమి సజీవంగా ఉంచడానికి పియండిఎస్ ద్వారా వేసే పంటలు మరియు జీవామృతం ద్వారా సూక్ష్మజీవుల కదలిక వలన భూమి గుల్ల బారుతుందని తెలిపారు. ఈ విధంగా 365 రోజులు భూమి పచ్చగా వుండటంవల్ల భూసారం దెబ్బతినకుండా వుంటుందని తద్వారా నీటి వినియోగం తగ్గుతుందన్నారు. గండూరుపల్లి గ్రామంలో స్వయం సహాయక బృందాలసభ్యులతో కలసి సమావేశమై వారితో ముఖాముఖి నిర్వహించారు. మహిళా సంఘలు ఏవిదంగా పకృతి వ్యవసాయాన్ని ముందుకు తీసుకెల్తున్నా రు, సామూహిక ఇన్పుట్ ప్రిపరేషన్,పెరటి తోటల పెంపకం, మహిళా సంఘాల ద్వారా తీసుకునే రుణాల గూరించి అడిగి తెలుసుకున్నారు. ఈయన వెంట జిల్లా జెడిఎ సత్యవాని,ఆత్మా పిడి శివ నారాయణ,మండల వ్యవసాయాధికారి సోమసుంధరం,ఎపిసిఎన్ఏప్ డిపియం మాలకోండయ్య,అడిషనల్ డిపియం మునిరత్నం, యంటీ సుబ్బయ్య, తూమాయి గ్రామ సర్పంచ్ పైడిపూల చంద్రమోహన్,పకృతి వ్యవసాయం సిబ్బంది,రైతులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు పాల్గోన్నారు.

# 12 శనివారాల హుండీ ఆదాయం రూ.1.11 కోట్లు



**వలేటివారిపాలెం సెప్టెంబరు 14, ప్రభాతవార్త** మాలకొండ నందలి శ్రీమాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామివారిని శనివారం సుమారు 10వేల మందిదాకా భక్తులు దర్శించు కున్నారు.తద్వారా సా ్వమివారికి రూ.11,74,616లమేర ఆదాయం సమకూరింది.ఆలయ ప్రధాన అర్చకులు గౌరీ భక్తులకు తీర్ధప్రసాదాలు అ ందచేశారు.అష్టోత్తర పూజల వలన రూ.8,500లు,కుంకుమార్చన పూజల ద్వారా రూ.25,120లు,వివాహాల నిర్వహణ వలన రూ.4,000లు,తలనీలాలుటిక్కెట్లు వలన రూ.59 ,975లు, వాహనపూజల వలన రూ.5,080లు, ప్రత్యేకదర్శనం రూ.3,63,500లు, స్థలపురాణం పుస్తకముల అమ్మకం వలన రూ.620లు,రూముల అద్దెలు రూ.30,910లు,కవర్లు అమ్మకం వలన రూ.7,200లు,అన్నదానం నిమిత్తం ంరూ.4,61,616లు,లడ్డుప్రసాదం అమ్మకాల వలన రూ.1,86,095లు విరాళాలు రూ.22,000లు చొప్పున స్వామి వారికి భక్తులు సమర్పించారు.

**హుండీల ఆదాయం రూ.1.11కోట్లు:** అదేవిధంగా స్వామివారికి జూన్,జూలై,ఆగస్టు మూడు మాసాలలోని 12 శనివారాలలో హుండీల ద్వారా కూ.1,11,59,854ల మేర ఆదాయ సమకూరిందని ఆలయ డిప్యూటీ కమీషనర్ కె.బి శ్రీనివాసరావు తెలిపారు. భక్తులు తమ తమ కానుకలను, మొక్కుబడులను, పిడికిటి రూకలును, నిలువుదోపిడిలను ఆలయ హుండీల ద్వారా స్వామివారికి సమర్పించారు.ఈ హుండీలు నిండడంతో శుక్రవారం లెక్కించారు.ఈ నగదుతోపాటు 0.280 గ్రాముల బంగారం, 1634 గ్రాముల వెండి, 178రష్యా డాలర్లు,100డాలర్ల ఆస్ట్రేలియా కరెన్సీ,60యూరోల యూరో దేశ కరెన్సీ, 2దినార్‌ల కువైట్ కరెన్సీ,1రియాల్ కుటార్ కరెన్సీ, 100రాండ్‌ల సౌత్ ఆఫ్రికా కరన్సీ, చొప్పున భక్తులు స్వామి వారికి సమర్పించా రు.కందుకూరు గ్రూపు దేవాలయాల గ్రేడ్-1ఈవో రవీంద్రనాథ్ ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. కందుకూరు యూనియన్ బ్యాంక్ మేనేజర్,వలేటివారిపాలెం ఏపీజీబీ మేనేజర్ సురేష్‌గారు ఆలయ అధికారులుతోపాటు మాదాల లక్ష్మినరసింహం,హర్ష తదితరులు పాల్గొన్నారు.

# జనవాణిలో పొదుపుగ్రూపుల్లో జరుగుతున్న అక్రమాలపై మహిళల ఫిర్యాదు




**నెల్లూరు,సెప్టెంబరు13 ప్రభాతవార్త-విద్య** శనివారం నగరంలోని స్థానిక గోమతి నగర్‌లోని జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యాయంలో నిర్వహించిన జనవాణి లో పొదుపు గ్రూపుల్లో జరుగుతున్న అవినీతి,అక్రమాలు, ఆర్పీ, పొదుపు గ్రూపుల్లోని కొందరు లీడర్లు చేస్తున్న అవకతవకలపై జనసేన నాయకులకు ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా ప్రదాన కార్యదర్శి, నగర పరిశీలకులు గునుకుల కిషోర్ ఆ మహిళల వద్దనుండి ఫిర్యాదులను అందుకుని మాట్లాడారు. గడిచిన ఐదు సంవత్సరాల వైకాపా పాలనలో పొదుపు గ్రూపుల్లో పాదర ్శకత కరువైందన్నారు. నెలకు ఓ సభ్యురాలు వాయిదా పుస్తకం, నగదును బ్యాంకు ఖాతాల్లో జమచేయ్యాల్సి ఉన్నా అది జరగటం లేదని, అన్నీ తామై వ్యవహరిసుక్తన్న పొదుపు సంఘాల లీడర్లు పూర్తిగా అవినీతికి పాల్పడుతున్నారన్నారు. సుమారు 20 లక్షల మేర అవకతవకలను పాల్పడినట్లు బాధితులు తమకు తెలిపారన్నారు. సుమారు 27 గ్రూపుల్లో ప్రాధమిక విచారణ చేపట్టగా సుమారు 50లక్షల నదగు దుర్వినియోగం అయిందని రుజువైందన్నారు. దీనిపై పోలీసులు కేసు కూడా నమెదు చేశారని, అయితే ఇప్పటి వరకు నగదు రికవరీ కాలేదన్నారు. పొదుపు డబ్బులు కాజేసిన లీడర్లపై చర్యలు తీసుకోకుండా కాలయాపన చేయటం మంచి పద్దతి కాదన్నారు. ఈ విషయమై పోలీసులను, పిడీ ని వివరణ కోరగా కేసులు నమోదు చేశామని, గ్రూపు సభ్యుల్లో సమన్వయ లోపం వల్లన సమస్య పరిష్కరించలేక పోతున్నామని తెలిపారన్నారు. దోషులను కటినంగా శిక్షించి,నగదు రికవరీ జరిగేవరకు బాధితుల పక్షాన జనసేన అండగా ఉంటుందని ఆయన తెలిపారు. 50లక్షల నిదుల దుర్వినియోగం కేసులో కేవలం అసిస్టెంట్ మ్యానేజర్ ని మాత్రమే నిందితులను చేసి మిగిలిన వారిని ఒదిలేయటాన్ని తాము సమర్ధించబోమన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన లీగల్ సెల్ చదలవాడ రాజేష్, కార్యాలయ ఇన్‌చార్జ్ జమీర్, రామచంద్రరావు, శరత్ తదితరులు పాల్గొన్నారు.

# చల్లగిరి ప్రసాద్‌కు టాప్ పెర్ఫార్మర్ అవార్డు




**మనుబోలు, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త** తెలుగుదేశం పార్టీ 2024 ఎన్నికల్లో కంటెంట్ యాప్ ద్వారా విస్తృత స్థాయి ప్రచారం చేసిన స్థానిక బీసీ నాయకుడు చల్లగిరి ప్రసాద్‌కు టాప్ పెర్ఫార్మర్ అవార్డు లభించింది. చల్లగిరి ప్రసాద్‌కు ఈ అవార్డును మాజీ మంత్రి సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి శుక్రవారం నెల్లూరు పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకుల సమక్షంలో అందజేశారు. నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర మొదలుకుని కూటమి ప్రభుత్వం ఘన విజయం సాధించేంత వరకు ప్రసాద్ సోషల్ మీడియాలో తెలుగుదేశం పార్టీకి అండగా నిలిచారు. ఈ సందర్భంగా రాష్ట్ర విద్యాశాఖ మంత్రి వర్యులు నారా లోకేష్ చల్లగిరి ప్రసాద్‌ను ప్రత్యేకంగా అభినందించారు. నెల్లూరు జిల్లా సర్వేపల్లి నియోజకవర్గం నుండి ప్రసాద్‌కు ఈ అవార్డు దక్కడం విశేషం. ఈ సందర్భంగా నారా లోకేష్ మెసేజ్ పెడుతూ తనకు, పార్టీకి అండగా నిలిచిన మీ లాంటి కార్యకర్తల రుణం తీర్చుకోలేమని తెలిపారు. మిమ్మల్ని కట్టడి చేయాలని చూసినా, కేసులు పెట్టినా మీరు చేసిన పోరాటం స్ఫూర్తిదాయకం అన్నారు. నిజాన్ని నిర్భయంగా ప్రజల్లోకి తీసుకెళ్లిన మీ చొరవ అందరికి ఆదర్శం కావాలని తెలిపారు. తెలుగుదేశం ఇమేజ్ దెబ్బతీయడానికి జగన్ చేస్తున్న ప్రచారాన్ని కుట్రను తిప్పికొట్టాలని ఈ సందర్భంగా లోకేష్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా చల్లగిరి ప్రసాద్ మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ విజయం సాధించడం, నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావడం, నారా లోకేష్ కు విద్యాశాఖ మంత్రి పదవి దక్కడం చాలా సంతోషంగా ఉందన్నారు. అలాగే సర్వేపల్లి నియోజకవర్గం నుండి కాకాణి గోవర్ధన్‌రెడ్డిని ఓడించిన సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి విజయం సాధించి మళ్లీ పార్టీకి పూర్వవైభవం వచ్చిందని తెలిపారు. తనకు ఈ అవార్డు ఇచ్చిన నారా లోకేష్ బాబుకు ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి చేసే కార్యక్రమాలకు అండగా ఉంటానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పొన్నూరు రామకృష్ణయ్య, సానె వెంకటరమణయ్య, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ హిందీ దినోత్సవం



**బుచ్చి సెప్టెంబర్ 14 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెంలోని శ్రీగోపాల కృష్ణ య్య స్కూల్‌లో జాతీయ హిందీ ది నోత్స వాన్ని ఘనంగా నిర్వహిం చా రు. ఈ సందర్భంగా విద్యార్దులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విద్యార్దులకు బహుమతులు అంద జేశారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా విశ్రాంత హిందీ ఉపాధ్యాయులు దేవరాయపల్లి నాగార్జున వ్యవహారించారు. ఈ సందర్భంగా ఆయన హిందీ భాషా యొక్క ప్రాముఖ్యతను గురించి తెలియజేశారు. పాఠశాలలో 18 సంవత్స రాల నుండి పనిచేస్తున్న హిందీ పండిట్ అమీర్‌ని సన్మానించి బహుమతి అందజేశారు. ఈకార్యక్రమంలో కరస్పాండెంట్ శ్రీదర్, ప్రిన్సి ఫల్ సురేఖ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారం గర్బవతులకు,బాలింతలకు సంపూర్ణ ఆరోగ్యం



**బుచ్చి సెప్టెంబర్ 14 ప్రభా త వార్త** గర్బవతులకు,బాలిం తలకు పౌష్టికాహారం చాలా కీలకమైనదని కౌన్సిలర్ నాగరాజు సూచించా రు.బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీలోని కట్టుబడిపాళెం అంగన వాడీ సెంటర్‌లో సూపర్ వైజర్ శకుంతల ఆద్వర్యంలో జరి గిన పౌష్టికాహార మాసోత్స వాలలో కౌన్సిలర్ కత్తి నాగరాజు ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు తల్లులకు గర్బవతులకు బాలామృతం,పౌష్టికాహారం అందజేశారు. అనంతరం ఎఎన్‌ఎం సిహె చ్. శివలక్ష్మి.పౌష్టికాహారం వల్ల కలిగే లాభాలను వివరించారు. గర్బవతులకు రక్తహీనత రాకుండా అంగన్‌వాడీ కేంద్రాలలో బాలామృతం, గుడ్లు పౌష్టికాహారం అందిస్తున్నారని దానిని ప్రతి ఒక్కరు సద్వి నియోగం చేసు కోవాలని సూచించారు. పిల్లలకు తప్పకుండా వ్యాక్సినేషన్ వేయించాలని కోరారు. అలాగే ప్రతి ఒక్కరు ప్రభుత్వ వైద్యశాలలోనే కాన్పులు చేయించుకోవాలని ఆమె చెప్పారు. ఈకార్యక్రమంలో ఎఎన్‌ఎం సిహెచ్. వరలక్ష్మి, అంగన్‌వాడీ టీచర్ వై ఝాన్సీ రాణి, అంగన్‌వాడీ టీచర్స్ సిహెచ్ సిందూర, కె.సుబ్బమ్మ, బి.వా సవి, పి.సుమలత, సిహెచ్ .సుప్రజ,ఆశాలు శ్యామల, వరలక్ష్మి పాల్గొన్నారు.ఈకార్యక్రమంలో మదర్స్ కి వంటల పోటీలు పెట్టి బహుమతులు అందజేశారు.

## కామ్రేడ్ సీతారామ్ ఏచూరి మరణం తీరనిలోటు




**కావలి రూరల్, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త** కామ్రేడ్ సీతారామ్ ఏచూరి మర ణం తీరనిలోటు అని ఒక మహానా య కుడిని కోల్పోయామని కావలి పట్టణం సిపియం పార్టీ పట్టణ కార్యదర్శి పసుపు లేటి పెంచలయ్య తెలియచేశారు. కావలి పట్టణంలోని సిపియం కార్యాలయంలో శనివారం కామ్రేడ్ సీతారామ్ ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘ నంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా పసుపులేటి పెంచలయ్య మాట్లాడారు. మార్టిస్టు పార్టీ గొప్పనాయకుడిని కోల్పోయిందని ఏచూరి మరణం దేశానికి, పీడిత ప్రజానీకానికి తీరనిలోటు అని తెలియచేశారు. ఏచూరి 1952వ సంవత్సరంలో తెలుగు సామాన్య కుటుంబంలో జన్మించి విద్యార్థి సంఘం నాయకుడిగా సిపిఐయం పార్టీలో అంచెలం చలుగా ఎదిగి ఆల్‌ఇండియా ప్రధానకార్యదర్శిగా దేశం కొరకు, ప్రజల కొరకు, కార్మికుల కొరకు నిరంతరం శ్రమించారని తెలియచేశారు. సీతారామ్ ఏచూరి రాజ్యసభ సభ్యులుగా పార్లమెంటులో ప్రజావాణిని వినిపించేవారని తెలియచేశారు. మన దేశం మతం వైపు వెళ్లకుండా అడ్డుకుంటూ దేశ ప్రయోజనాలను కా పాడేందుకు నిరంతరం కృషి చేశారని ముఖ్యంగా ఏచూరి మరణం మార్టిస్టు పార్టీకి తీరని లోటు అని తెలియ చేశారు. ఆయన పోరుబాటలోనే కార్యకర్తలు పయనించాలని ఆయన ఆశయాలకు ప్రజా ఉద్యమాలను ముం దుకు తీసుకువెళ్లాలని పిలుపునిచ్చారు. అనంతరం సిపియం నాయకులు యస్ వెంకయ్య, టి సుబ్బ రామశర్మ, పి తిరుపాలు, చేవూరు వెంకటేశ్వర్లు తదితరులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో వై కృష్ణమో హన్, మేడ వెంకటేశ్వర్లు, కె జాన్, మాధవ, కె చెన్నయ్య, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## మర్రిచెట్టు సంఘం గిరిజనకాలనీలో విఘ్నేశ్వరుడిని దర్శించుకున్న ఎమ్మెల్యే దగుమాటి



**కావలి, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త** కావలి మున్సిపాలిటి పరిధిలోని ము సునూరు 15వ వార్డు మర్రిచెట్టు సం ఘం గిరిజన కాలనీలో శనివారం మ హాగణపతి ఉత్స వాల వేడుకల్లో కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రి ష్ణారెడ్డి పాల్గొన్నారు. వినాయకుడికి ఆయనే స్వయంగా హారతులిచ్చి ప్ర త్యేక పూజలు చేశారు. ఉత్సవ కమి టి సభ్యులు ఎమ్మెల్యేకు ఘనస్వా గతం పలికారు. ముగ్గుల పోటీలను ఆయన తిలకించారు. విజేతలకు ఎమ్మెల్యే చేతులమీదుగా బహు మతులు అందచేశారు. ఎమ్మెల్యే దగుమాటి రాకతో సంబరాలు చేసుకున్నారు.

## మర్రిపాడులో సీతారాం సంతాప సభ



**మర్రిపాడు, సెప్టెంబర్14 ప్ర భాతవార్త :** మండల కేంద్రమైన మర్రిపాడులోని సిపిఎం భవ నంలో శనివారం సిపిఎం పార్టీ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారం ఏచూరి సంతాప సభ ను నిర్వహించారు. ఈసంద ర్భంగా ఆయన చిత్రపటానికి జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి మూలి వెంగయ్య, మండల కార్యదర్శి సయ్యద్ రహమతుల్లా , సిఐటియు క్యాదర్శి బత్తల రత్నయ్య లు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా వారు సీతారం ఏచూరి దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ప్రజాసంఘాల నాయకులు, సిపిఎం పార్టీ సినీయర్ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

## వైభవంగా అన్నదాన ప్రసాద వినియోగం

**కావలి, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త** కావలి పట్టణ కలుగోళ శాంభవిదేవి ఆలయ ప్రాంగణంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి మాజీ ఏయంసి ఛైర్మన్ మలిశెట్టి వెంకటేశ్వర్లు, ఆయన సతీమణి మాజీ కౌన్సిలర్ మలిశెట్టి విజయలక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో జరుగుతున్న గణేష్ నవరాత్రి ఉత్స వాల్లో భాగంగా శనివారం అన్నదాన ప్రసాద వినియోగం ఎంతో వైభవంగా జరిగింది. రాత్రి లోకకళ్యాణం కోసం 108 రకాల నైవేద్యాలతో శ్రీ సిద్ధిబుద్ధి సమేత వరసిద్ధి వినాయక స్వామివార్ల కళ్యాణం ఎంతో కన్నులవిందుగా జరిగింది. రాత్రి దశహారతులు చేపట్టారు. హైదరాబాద్ మణి ఈవెంట్స్ వారిచే డ్యాన్స బేబిడ్యాన్స్ కార్యక్రమం జరిగింది.

## పొగాకు వేలం ప్రక్రియ ముగింపు



**మర్రిపాడు,సెప్టెంబర్14ప్రభాతవార్త :** 2023-24 పంటకాలానికి సంబంధిం చి పొగాకు వేలం ప్రక్రియ శనివారంతో ముగిసిందని వేలం కేంద్ర నిర్వహణా ధికారి జి.రాజశేఖర్ తెలిపారు. 20 23-24 పంటకాలానికి సంబంధించి డిసిపల్లి పొగాకు వేలం కేంద్రం పరిధి లోని పొగాకు పంట 6.30మిలియన్ కేజీల పొగా కు పండించడానికి అనుమతించగా 9.75మిలియన్‌కేజీల పొగాకును పండిం చారన్నారు. అధికంగా పండించిన పొగాకు పంటకు ఎటువంటి అపరాధ రుసుము లేకుండా అమ్మబడిందన్నారు. సరాసరి ధర 261.53రూపాయలతో అమ్మకాలు జరిగాయన్నారు. సరాసరి ధర గత సంవత్సరం పంటకాలంలో 208.79రూపాయలు ఉండగా గతసంవత్సరం పంటకాలం ధరకంటే 52.74రూపాయలు ఎక్కువగా లభించిందన్నారు. ఈపంటకాలంలో వేలం కేంద్రంలో పొగాకు చూర, పండుగుల్ల కూడా అమ్మబడిందన్నారు. ఈసంవత్స రం ఎటువంటి ఒడిదుడుకులు లేకుండా పొగాకు రైతులు పండించిన పొంగాకు పంట అమ్ముకున్నారని పొగాకు రైతులు సంక్షేమానికి కావాల్సిన అన్ని చర్యలను పొగాకు బోర్డు తీసుకుంటుందన్నారు. వచ్చే పంట కాలానికి సంబంధించి ఒక బ్యారన్‌కు 4275కిలోలకు అనుమతించబిందన్నారు. పొగాకు బోర్డు అనుమతించిన మేరకే పొగాకు పండించాలని అధికంగా పండిస్తే నష్టాలు వస్తాయని, పొగాకు బ్యారన్‌లు భూమి అధికకౌలుకు తీసుకోవడం వలన నష్టాలు వచ్చే ప్రమాదం ఉందన్నారు. కావున రైతులు తొందరపడి అధిక ధరలకు తీసుకోరదన్నారు. 2023-24 వేలంప్రక్రియ విజయవంతమయ్యేందుకు సహకరించిన పొగాకు రైతు సంఘ నాయకులకు, రైతులకు , బయర్స్ కు , బోర్డు సిబ్బందికి ఆయన ధన్యవాదాలు తెలిపారు.

## వరదబాధితులకు శాంతినికేతన్ విరాళం



**అనంతసాగరం,సెప్టెంబర్14ప్రభాతవార్త** : మండల కేంద్రమైన అనంతసా గరం లోని శాంతినికేతన్ ఇంగ్లీష్‌మీ డియం హైస్కూల్ కరస్పాండెంట్ గోలి ప్రభాకర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు కలసి విజయవాడ వరద బాధితుల సహా యా ర్థం 1,88,500రూపాయలను మండల విద్యాశాఖాధికారి-2 కాటంరెడ్డి ప్రభాక ర్‌రెడ్డి సమక్షంలో విరాళాలు సేకరించా రు. కరస్పాండెంట్ గోల్పిభాకర్ మాట్లాడుతూ సేకరించిన విరాళాలను అపస్మా జిల్లా కమిటీకి అంద జేస్తామన్నారు. మండల విద్యాశాఖాధికారి కాటంరెడ్డి ప్రభాకర్‌రెడ్డి పాఠశాల యాజమాన్యానికి ,విద్యా ర్థులకు విధ్యాశాఖ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## విజయవాడ వరదబాధితులకు ఠాగూర్‌పాఠశాల విరాళం



**అనుమసముద్రంపేట,సెప్టెంబర్14ప్ర భా తవార్త :** మండల కేంద్రమైన ఏఎస్‌పేట లోని ఠాగూర్ ఇంగ్లీష్‌మీడియం స్కూల్ ఆధ్వర్యంలో శనివారం విజయవాడ వరదబాధితుల సహాయార్థంగా విద్యా ర్థు లు, ఉపాధ్యాయులు, పాఠశాల యా జమాన్యం నుంచి 1,66,610రూ పా యలు విరాళం అందజేశారు.ఈ విరాళా న్ని స్థానిక ఎస్ఐ ఎ.సైదులు సమక్షంలో పాఠశాల కరస్పాండెంట్ సి.హెచ్.వెంకటరమణారెడ్డి , పాఠశాల డైరెక్టర్ కె.దొరస్వామిరెడ్డిలకు అందజేశారు. ఈమేరకు సోమవారం అపస్మా జిల్లా వారికి అందజేస్తామన్నారు. సేకరించిన మొత్తాన్ని జిల్లా అపస్మా ఆధ్వర్యంలో సిఎం రిలీఫ్ ఫండ్‌కు పంపుతామన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నిమ్మలపల్లివారి వినాయక విగ్రహంవద్ద అన్నదానం



**జలదంకి,సెప్టంబర్14,ప్రభాతవార్త:** వినాయక చవితి వేడుకల్లో భాగంగ జలదంకి నిమ్మలపల్లి శ్రీనివాసులు రైస్‌మిల్ ప్రాంగణంలో ఏర్పాటుచే సివున్న గణేష్ విగ్రహం నిత్యం విశేష పూజలందుకుంటు అలరారుతుం ది.తొమ్మిదవరోజులపాటు జరిగే ఈ సంబరాలలో శనివారం ఉట్టుకొట్టుకార్యక్రమం యువత ఆనందోత్స హాలమద్య దిగ్విజయంగ జరిగిం ది.మద్యాహ్నంవేళ బారి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.గ్రామస్తులేకాకుండ ఇతర గ్రామాలవారు కూడా పాల్గొనడం విశేషం,రాత్రివేళ చేపట్టిన భజన కార్యక్రమం భక్తులను అలరింపజేసింది.ప్రతి ఏడాది శ్రీనివాసులు కుమారుడు ఉదయగిరి నియోజకవర్గ జనసేన సీనియర్ నాయకుడు నిమ్మలపల్లి రామచైతన్య ప్రత్యేక దృష్టిపెట్టి వేడుకలు అత్యంత భక్తిశ్రద్దలతో నిర్వహింపచేస్తూ సఫలీకృతం అవుతారు,ఎక్కడ ఎలాంటి లోపాలు లేకుండ వేడకలు నిర్వహించే తీరును పలువురు ప్రశంశిస్తు వుంటారు.ఈక్రమంలో ప్రస్తుత సంబరాలు ఆకట్టుకుంటున్నాయి.యువత,ఆప్రాంత వాసులు ఆయన మాటను జవదాటకుండ విజయ వంతంలో తమవంతు సహకారం అందించడం విశేషం.

## జలదంకిలో ప్లెక్సీ వివాదం ! ఉద్రిక్తతల నడుమ సిఐ చొరవ !!



**జలదంకి,సెప్టంబర్14,ప్రభాతవార్త:** మం డలకేంద్రమైన జలదంకిలో శని వారం పెక్సీ ఏర్పాటు తీవ్ర వివాదాన్ని రేపింది.స్థానిక ఆర్‌టిసి బస్టాండ్ ప్రాం గణంలో దివంగత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహం సమీ పంలో పడమటి బాగాన ఏర్పాటుచే సివున్న రాజశేఖరరెడ్డి పెక్సీ కి అడ్డంగ మరో ప్లెక్సీ కట్టడం వివాదానికి దారి తీసింది.దానిని రాజశేఖరరెడ్డి అభిమాని వాకా మహదేవరెడ్డి తప్పుపట్టి వ్యతిరే కించారు.బస్టాండు లో ఎంతో స్థలం వుంది మరోచోట కట్టుకోవచ్చు గదాయని ఆయన వాదన.అందుకు ఆదే స్థలంలో మాప్లెక్సీ గతంలో ఏర్పాటు చేసివున్నాము మొన్న రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్బంగ రిక్వెస్ట్ చేస్తే పంచాయతి కార్యదర్శి రామకృష్ణారెడ్డి దగ్గరుండి పెక్సీ ఏర్పాటు చేయించారని.ఆకార్య క్రమం కార్యం అయిన అనంతరం మాప్లెక్సిని కట్టాలికద ఆని పంచాయతి వైస్ ప్రసిడెంట్ టిడిపినేత కూరపాటి మాలకొండారెడ్డి ప్రశ్నిస్తున్నాడు.గత రెండురోజుల క్రితం ప్లెక్సీ ఏర్పాటుకు కార్యదర్శి ఆదేశాలతో పారిశుద్య కార్మికులు ప్రయత్నిస్తే మహదేవరెడ్డి అడ్డుకున్నాడు. ఈ క్రమంలో శనివారం మాలకొండారెడ్డితోపాటు స్థానిక కూటమి నేతలు బస్టాండ్ ప్రాంగణానికి చేరుకొని టిడిపి ప్లెక్సి ఏర్పాటుకు ఉపక్రమించారు. ఆసమయంలో మాధవరెడ్డి అక్కడకు చేరుకొన్నారు.దీనిపై ప్రశ్నించడంతో వారిదువురిమద్య తీవ్ర వాగ్వివాదం జరిగింది.ఒకరినొకరు తోసుకొని సవాళ్ళు ప్రతి సవాళ్ళకు దిగారు.ఎస్ఐ లతీపున్నీస తన సిబ్బందితో అప్పటికే అక్కడకు చేరుకొని పర్యవేక్షిస్తున్నారు.ఇరువురికి నచ్చజెప్పే ప్రయత్నం చేశారు అయిన వారు భీష్మించుకున్నారు.కార్యదర్శి అక్కడకు చేరుకొని గతంలో జరిగిన విషయాన్ని ఎస్ఐకు వివరించారు.దీంతో మహదేవరెడ్డికి ఎస్ఐ మరోమారు నచ్చజెప్పే ప్రయత్నం చేశారు.ఇరువర్గాల అనుచరులు బస్టాండ్ ప్రాంతానికి చేరుకొనడంతో పరిస్థితిపై ఆందోళన అందరిలో నెలకొంది.అదే సమయంలో కలిగిరి సిఐ ఫోన్ అంటు ఎస్ఐ మహదేవరెడ్డికి తెలిపి అందించింది.సిఐ మహదేవరెడ్డితో మాట్లాడిన అనంతరం వివాదం సద్దుమణిగింది.దీంతో అందరు ఊపిరి పీల్చుకున్నా రు.అయితే ఈవివాదం గామంలో నివురుగప్పిన నిప్పుల వుందని పలువురు అంచనావేస్తుండడం గమనార్హం.

## రోమింగ్‌లో అంతరాయం లేని ఇంటర్నెట్

**నెల్లూరు, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త- వైద్యం** నెల్లూరు జిల్లాలోని భారతీయ సంచార్నిగం లిమిటెడ్ ఫైబర్ టు-ది-హోమ్(ఎఫ్‌టీటీహెచ్) వినియోగదారులందరికి దేశ వ్యాప్తంగా రోమింగ్‌లో అంతరాయం లేని వేగవంతమైన ఇంటర్నెట్ సేవలను అందిస్తున్న నెల్లూరు జిల్లా బీఎస్ఎన్ఎల్ జనరల్ మేనేజర్ సి.అమరేందర్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. బీఎస్ఎన్ఎల్ ఎఫ్ డీటీహెచ్ వినియోగదారులు ఇప్పుడు ఎంచుకున్న హాట్స్పాట్ స్థానాల్లో కూడా హైస్పీడ్ వైఫై కనెక్టివిటిని ఆనందించవచ్చు అన్నారు. ఈ సేవల ద్వారా డిజిటల్ మౌలిక సదుపాయాలను మెరుగుపరచడంలో ఇంట్లో, ప్రయాణంలో ఉన్న ఎఫ్‌టీటీ హెచ్ వినియోగదారులకు అంతరాయం లేని ఇంటర్నెట్ కనెక్టివిటి అందించడంలో బీఎస్ఎన్ఎల్ నిబద్దతతో సేవలను అందిస్తుందన్నారు. ఈ ఉచిత వైఫై రోమింగ్ సేవను2, బీఎస్ఎన్ఎల్ ఎఫ్‌టీటీ హెచ్2 హెచ్‌టీటీపీఎస్://పీఓఆర్‌టీఏఎల్.బీఎస్ఎన్ఎల్.ఐఎన్/ఎఫ్‌టీటీహెచ్/హైఫై రోమింగ్ యుఆర్ఎల్‌ని వినియోగించడంతో సులభమైన నమోదు పక్రియను పూర్తి చేయాలని కలిపాడు అంతరాయం లేని కనెక్టివిటి రిజిస్టర్డ్ సర్వత్రా బీఎస్ఎన్ఎల్ వైఫై వినియోగదారులు వేరొక బీఎస్ఎన్ఎల్ వైఫై హాట్స్పాట్లో రోమింగ్ చేస్తున్నప్పుడు ఎటువంటి రీ థెంటికేషన్ అవసరం లేకుండా వేగవంతమైన ఇంటర్నెట్ సేవను పొందవచ్చని పేర్కొన్నారు. స్వంత ఖాతా వినియోగం రోమింగ్ వినియోగదారు యొక్క ఇంటర్నెట్ వినియోగం వారి యొక్క స్వంత ఎఫ్‌టీటీహెచ్‌ఖాతా(ఎఫ్‌యుపీ)తో మాత్రమే లెక్కించబడుతుందని, రోమింగ్లో ఒకొక్క ఎఫ్‌టీటీహెచ్ ఖాతాలో 4 మొబైల్ ఫోన్ ఈ ఉచిత వైఫై సేవలను పొందవచ్చని అమరేందర్‌రెడ్డి తెలియజేశారు. ఈ సందర్భంగా నెల్లూరు టెలికాం జిల్లా బీహెడ్ మాట్లాడుతూ డిజిటల్ సాధికారిత, డిజిటల్ కనెక్టివిటిని పెంపొందించడంలో కీలకమైన ముందడుగు వేయాలన్న బీఎస్ఎన్ఎల్ దృక్పధానికి అనుగుణంగానే ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. మేము మా వినియోగదారులకు వేగవంతమైన అంతరాయం లేని ఇంటర్నెట్ సేవలను అందించడానికి కట్టుబడి ఉన్నామని ఆయన వ్యాఖ్యానించాడు. మరింత సమాచారం కోసం దయచేసి అధికారిక బీఎస్ఎన్ఎల్ వెబ్‌సైట్ డబ్ల్యూ డబ్ల్యూ ఏపీ.బీఎస్ఎన్ఎల్ ఎల్.సిఓ ఐఎన్‌ని సందర్శించవచ్చని అమరేందర్‌రెడ్డి తెలిపారు.

## డిసిపల్లిలో 259కోట్ల పొగాకు కొనుగోళ్ళు



**ఆత్మకూరు,మర్రిపాడు,సెప్టెంబర్14ప్రభాత వార్త:** నెల్లూరుజిల్లా డిసిపల్లి పొగాకు వేలం కేంద్రంలో శనివారం నాటితో పొగాకు కొను గోళ్ళు పూర్తయ్యాయి. ఈ వేలం కేంద్రం ద్వా రా 259కోట్ల రూపాయల విలువైన పొగాకు కొనుగోళ్ళు జరిగాయనివేలంకేంద్ర నిర్వహణా ధికారి జి.రాజశేఖర్ తెలిపారు. వేలం ము గింపు సందర్భంగా ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడారు.డిసిపల్లి వేలంకేంద్రాన్ని మార్చి 6వ తేదీ ప్రారంభించామన్నారు. 125రోజుల పాటు జరిగిన వేలానికి 2082మంది రైతులు 97,570పొగాకు బేళ్ళను తీసుకొని రాగా వీటిలో 15,602 పొగాకు బేళ్ళను వివిధ కారణాలతో వేలానికి అనుమతించలేదన్నారు. నో సేల్ కింద 3,891, నోబిడ్ కింద 7182, ఆర్‌ఆర్ కింద 53, సిఆర్ కింద 2546, బిఆర్ కింద 1930బేళ్ళను వివిధ కారణాలతో వేలానికి అనుమతించలేదన్నారు. 43కంపెనీల కొనుగోలుదారులు 81,968 పొగాకు బేళ్ళను 259కోట్ల రూపాయలకు కొనుగోలు చేశారని రాజశేఖర్ తెలిపారు. వేలంలో కేజీ కి గరిష్టధర 358రూపాయలు , కనిష్ట ధర 60రూపాయలు, సగటు ధర 253.41రూపాయలు పలికిందన్నారు. గత సంవత్సరం సగటు ధర 208.79రూపాయలు పలుకగా ఈ సంవత్సరం 52.74రూపాయలు ఎక్కువగా లభించిందన్నారు. భారత పొగాకుబోర్డు డిసిపల్లి వేలం కేంద్రానికి 6.27మిలియన్ కిలోల పొగాకు కొనుగోళ్ళు లక్ష్యంగా నిర్ణయించగా రైతులు 9.75మిలియన్ కిలోల పొగాకు ను దిగుబడి చేశారన్నారు. మొత్తంగా 2085మంది రైతులు 1720.50 పొగాకు బ్యారన్‌ల పరిధిలో 4989.46హెక్టార్లకు బోర్డు ద్వారారిజిస్ట్రేషన్ చేసుకొని ఉన్నా రన్నారు. దీనికి గాను 4930హెక్టార్లలో రైతులు పొగాకును సాగుచేశారన్నారు.

**పొగాకు చరిత్రలో రికార్డ్** నెల్లూరు జిల్లాలో పొగాకు సాగు ప్రారంభమైన నాటి నుండి ఈ సంవత్సరం పలికిన ధరలో చరిత్రలో నిలిచిపోనున్నాయి. నెల్లూరు జిల్లా పొగాకు రైతాంగానికి వాతావ రణపరిస్థితులు అనుకూలించనప్పటికీ కర్ణాటక, రాష్ట్రంలోని బయట ప్రాంతాల్లో అధిక వర్షాల వలన పంట దెబ్బతినింది. ఈ నేపథ్యంలో నెల్లూరుజిల్లాలోని పొగాకు రైతులకు ఎంతో లాభం చేకూరింది. రైతులు పొగాకు ఉత్పత్తికి పెట్టిన పెట్టుబడులు పోను ప్రతి రైతుకు లక్షలాది రూపాయలు లాభాలుగా వచ్చాయి. దొరపొగాకుగా ఉన్న పొగాకు రైతు కుటుంబాలను ఈసంవత్సరం పలికిన ధరలు వారి ఆర్థిక పరిస్థితిని పూర్తిసాగా మార్చివేశాయి. డిసిపల్లి వేలం కేంద్ర పరిధిలో గతంలో ఎన్నడూ లేని విధంగా అధిక ధర కేజీకి 358రూపాయలు , సగటు ధర 253.41రూపాయలు పలికి ఆల్ టైమ్ రికార్డ్‌ను సృష్టించిందని

## చల్లా శ్రీనివాసరావు కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు



**కందుకూరు, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, ఒంగోలు డైరీ మాజీ ఛైర్మన్ చల్లా శ్రీని వాసరావు తల్లి చల్లా లక్ష్మమ్మ గురువారం మరణించగా విషయం తెలుసుకున్న శాసన సభ్యులు ఇంటూరి నాగేశ్వర రావు శనివారం ఒగురు గ్రామంలోని వారి నివాసంలో శ్రీనివాసరావు పరామ ర్శించి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు. మండల పార్టీ అధ్యక్షులు నార్నె రోశయ్య, అల్లం వెంకటేశ్వర్లు, గుర్రం మాల్యాద్రి, గుళ్ళ సుధాకర్, గుళ్ళ శ్రీను, తిరుపతి స్వామి తదితరులు ఉన్నారు.

## జాతీయ లక్‌అదాలత్‌ను సందర్శించిన టీఆర్‌ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు




**కందుకూరు, సెప్టెంబర్ 14, ప్రభా తవార్త** స్తానిక టీఆర్‌ఆర్ డిగ్రీ కళా శాల, రాజనీతి శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులు కందుకూ రు పట్టణంలోని కార్టు కాంప్లెక్స్‌లో శనివారం జరిగిన జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని క్షేత్ర పర్యట నలో భాగంగా సందర్శించారు. ఏదైనా కేసులో ఇరు పార్టీల వారు ఉప శమనం పొందేందుకు జాతీయ న్యాయ సేవలు విభాగం తీసుకొచ్చిన ప్రత్యామ్నాయ కేసుల పరి ష్కారాల పక్రియే ఈ లోక్‌అదాలత్, జాతీయ స్థాయిలో సంవత్స రానికి నాలుగు సార్లు నిర్వహించే లోక్‌అ దాలత్ అనేది కక్షిదారుల తమ కేసులను పరిష్కరించుకోవడానికి ఒక సువర్ణ అవకాశం. ఈ కార్యక్రమంలో రాజనీతి శాస్త్ర విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొని కేసుల సరళి, కోర్టు ప్రొసిడింగ్స్, కేసుల రాజీపద్ధతి, ఉచిత న్యాయ సహాయం, న్యాయవ్యవస్థ పనితీరును నిశితంగా పరిశీలించారు. ఈ సందర్భన తమ అవగాహనను పెంచిందని, న్యాయ వ్యవస్థలోకి తమను భాగం అయ్యేలా చేయడానికి అవకాశం కల్పించిందని కార్యక్రమ అనంతరం విద్యార్థులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాజనీతి శాస్త్ర అధ్యాపకులు కోటపాటి నరేష్ రాజా, కళాశాల ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ పి.రాజగోపాల్ బాబు పాల్గొని విద్యార్థులకు మార్గ నిర్దేశం చేసి, విద్యార్థులకు ఇటువంటి కార్యక్రమాలను చూసేందుకు అనుమతి ఇచ్చిన లోక్‌అదాలత్ చైర్మన్, సివిల్ జడ్జి జే.శోభారాణి కి కృతజ్ఞతలు తెలియజేశారు.

## వరదబాధితులకు లుంబినీ విద్యార్థుల విరాళం



**చేజర్ల సెప్టెంబర్ 14 ప్రభాతవార్త** మండలకేంద్రమైన చేజర్లలలోని లుంబి ప్రవేటు విద్యాలయం, విద్యా ర్దులు, యాజమాన్యం, ఇటీవల విజయవాడలో సంబవించిన వరదబాధితులకు తమ వంతులో భాగంగా 88 వేల 20 రూపాయాలు లుంబినీ యాజమాన్యం విద్యార్దులు విరాళంగా శనివారం అందజేశారు. ఈ నగదును ఆత్మకూరు ప్రవేటు స్కూల్స్ అసోసియేషన్ అపస్మా అద్యక్షులుకి నగదును అందజేశారు. అనంతరం చిన్నారులలో పరోపకారం అనే అలవాటు అలవరుచుకోవడంలో ఉపాధ్యాయులు సైతం వాళ్లను ప్రేరేపించడంలో ఈ సొమ్మును విరాళంగా సమకూర్చారు. అపదలో ఉన్న వారిని ఆదుకోవాలని సంకల్పం విద్యార్దుల జీవితాలను సైతం ప్రగతిపథం వైపు అడుగులు వేసేందుకు పాఠశాల యాజ మాన్యం వారిని ప్రోత్స హించడంలో పలువురు వారిని అభినందిస్తున్నారు.లుంబినీ పాఠశాల యాజ మాన్యం బి.రమేష్, ఉపాధ్యాయ,ఉపాధ్యాయనిలు, విద్యార్దులను మండల ప్రజలు అభినందిస్తున్నారు.

## సంయుక్త నృత్య నిలయానికి 50వేలు రూపాయలు అందచేసిన బిఎంఆర్

**కావలి రూరల్, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త** కావలి పట్టణం తుఫాన్‌నగర్‌లోని నాట్యగురువు గంగపట్నం లిఖిత నిర్వహిస్తున్న సంయుక్త నృత్య కళానిలయం అద్దెకు 50వేల రూపాయలను కావలి మాజీ శాసనసభ్యులు, మాజీ రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్‌రావు సహకారంతో వారియొక్క బిఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా శనివారం సంయుక్త నృత్య కళానిలయానికి పంపడం జరిగింది. ఈ సందర్భంగా నాట్యగురువు గంగపట్నం లిఖిత మాట్లాడారు. తాను నిర్వహిస్తున్న నాట్య కళానిలయానికి అవసరమైన అద్దెను చెల్లిస్తానని బీద మస్తాన్‌రావు గతంలో హామీ ఇవ్వడం జరిగిందని తెలియచేశారు. ఇచ్చిన మాట ప్రకారం 2 సంవత్స రాలుగా సంయుక్త నృత్య నిలయానికి అద్దె చెల్లిస్తున్నారని తెలియచేశారు. సంయుక్త నృత్య కళానిలయానికి అవసరమైన బిల్డింగ్ నిర్మించేవరకు అద్దె చెల్లిస్తానని తెలిపిన మంచి మనసున్న మహారాజు నా ప్రాణదాత అయిన బీద మస్తాన్‌రావుకు ఎల్లవేళతా రుణపడిఉంటానని తెలియచేశారు.

## కావలి రూరల్ యస్ఐగా బాధ్యతలు చేపట్టిన తిరుమలరెడ్డి



**కావలి, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త** కావలి రూరల్ యస్ఐగా సిహెచ్ తిరుమలరెడ్డి శనివారం బాధ్యతలు చేపట్టారు. కావలికి ఆయన సుపరిచితుడు. ఆయన ఎన్నో సేవాకార్యక్రమాలు చేపట్టి అందరి మన్నలను పొందారు కూడా. దీంతో తిరుమలరెడ్డి రూరల్ యస్ఐ గా బాధ్యతలు చేపట్టడంతో పలువురు అభినందనలు తెలిపారు.










## లోక్ అదాలత్‌లో 1739 కేసులు పరిష్కారం



**కోవూరు, సెప్టెంబరు 14 ప్రభాతవార్త :** కోవూరులోని కోర్టు ప్రాంగణంలో శనివారం నిర్వహించిన జాతీయ మెగా లోక్ అదాలత్‌లో మొత్తం1739 కేసులు పరిష్కారం అయ్యాయి. అందులో క్రిమినల్ కేసులు1684 కాగా.. 5 కేసులు సివిల్‌తో పాటు వివిధ బ్యాంకులకు సంబంధించిన50 కేసులు కూడా పరిష్కారమయ్యాయి.దీనికి సంబంధించి 19.23 లక్షలు సెటిల్‌మెంట్ కావడం జరిగింది., ఈ మెగా లోక్ అదాలత్‌లో సీనియర్ సివిల్ జడ్జి పి. చైతన్య, లోక్ అదాలత్ సభ్యులు సాయి స్వరూప్, రాంబాబు, న్యాయవాదులు , బీఎస్ఎన్ఎల్ ఎస్‌బీఐ, పంజాబ్ నేషనల్ బ్యాంక్, యూనియన్ బ్యాంక్ సంబంధిత బ్యాంక్ మేనేజర్లు, ఫీల్డ్ ఆఫీసర్లు ఉన్నారు.










## భారతసేవారత్న అవార్డు అందుకున్న అంతిమతీర్పు రిపోర్టర్ కృష్ణ

**అనంతసాగరం, సెప్టెంబర్14 ప్రభాతవార్త :** పాత్రికేయ రంగంలో 25సంవత్సరాలకు పైగా పనిచేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న అనంతసాగరం మండల అంతిమ తీర్పు రిపోర్టర్ ఎం.కృష్ణకు కర్ణాటక రాష్ట్రం లోని బెంగుళూరులో శనివారం జాకూర్ లోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సముదాయ భవనంలో సోమల రాజు ఫౌండేషన్ ఆధ్వర్యంలో 12 వ వార్షికోత్సవం సందర్భంగా చైర్మెన్ శివరాజు చేతులమీదుగా విశిష్ట భారత్ సేవా రతన అవార్డును అందుకున్నారు. ఈసందర్భంగా కృష్ణ మాట్లాడుతూ భారతసేవా రత్న అందజేసిన సోమలరాజు ఫౌండేషన్ కు ధన్యవాదాలు తెలిపారు.










## లోక్ అదాలత్ ద్వారా సత్వర న్యాయం



**కోవూరు, సెప్టెంబరు14 ప్రభాతవార్త:** పెండింగ్ కేసుల పరిష్కారానికి కోర్టుల చుట్టూ తిరుగుతూ విలువైన కాలాన్ని వృధా చేసుకోకుండా లోక్ అదాలత్ ద్వారా అటువంటి కేసులకు పూర్తిస్థాయిలో పరిష్కారం చేసుకోవాలని సీనియర్ సివిల్ జడ్జి పి. చైతన్యఅన్నారు. కోవూరులోని కోర్టు ప్రాంణంలో శనివారం జాతీయ మెగా లోక్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలందరూ లోక్ అదాలత్‌పై పూర్తిస్థాయిలో అవగాహన చేసుకుని సత్వర న్యాయం పొందాలన్నారు. ఈ లోక్ అదాలత్‌లో పరిష్కారం అయ్యే కేసులన్నింటికీ పూర్తిస్థాయిలో చట్టభద్రత కూడా ఉంటుందన్నారు పెండింగ్ కేసుల పరిష్కారానికి కోర్టు చుట్టూ తిరుగుతూ కక్షిదారులు విలువైన కాలాన్ని వృథా చేసుకోకుండా రాజీకి వీలు పడే కేసులను లోక్ అదాలత్‌లో సులువుగా పరిష్కరించుకోవచ్చని అన్నారు. . లోక్ అదాలత్ సభ్యులు సాయి స్వరూప్, రాంబాబు, న్యాయవాదులు, తదితరులు ఉన్నారు.

## పారదర్శకంగా ఇసుక డంపింగ్ పనులు



**కోవూరు, సెప్టెంబరు 14 ప్రభాతవార్త :** మండలం పోతిరెడ్డిపాలెం పంచాయతీలోని షుగర్ ఫ్యాక్టరీ ఆవరణంలో ఉన్న ఇసుక డంపింగ్ పనులను శనివారం తహసీల్దార్ నిర్మలానంద బాబా పరిశీలించారు. మాట్లాడుతూ జిల్లా అధికారుల ఆదేశాల మేరకు పెన్నానది పరివాహక ప్రాంతాల నుంచి ఇసుక డంపింగ్ ప్రక్రియ కొనసాగుతుందన్నారు. అనంతరం ఆయన పోతిరెడ్డిపాలెం, పెన్నానది పరివాహన ప్రాంతంలో జరుగుతున్న ఇసుక తరలింపు ప్రక్రియను కూడా ఆయన పరిశీలించారు.







## వినాయకుని దర్శించుకున్న ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు



**కందుకూరు, సెప్టెంబర్ 14, ప్రభాతవార్త** కందు కూరు పట్టణం 24వ వార్డు వెంకటేశ్వరనగర్‌లో స్థానిక యువత ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వి నాయకుని శనివారం శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశా రు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకి స్థానిక యువకులు శాలువాతో సత్కరించి సాదరంగా ఆహ్వానించారు. వార్డు టీడీపీ అధ్యక్షుడు మదిర మధు, పార్టీ నాయకులు వడ్డెళ్ళ రవిచంద్ర, బెజవాడ ప్రసాద్ పాల్గొన్నారు.

## పల్స్ సర్వే మరింత వేగవంతం కావాలి



**కోవూరు, సెప్టెంబరు 14 ప్రభాతవార్త** : కోవూరు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ల పర్యవేక్షణలో పల్స్ సర్వే శనివారం సైతం కొనసాగింది. మండలంలో జరుగుతున్న ఈ సర్వేను ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ జగదీష్ నిశితంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటిలో కుళాయి కనెక్షన్ ఉందా లేదా అనే విషయాలను ఈ సర్వేలో నమోదు చేయడం జరుగుతుందన్నారు.

## ఖర్చు, కాలయాపనలేని అంతిమ తీర్పు లోక్‌అదాలత్‌లోనే సాధ్యం



**కావలి, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త** కోర్టులో పెండింగ్‌లో ఉన్న కేసులు, ఖర్చు, కాలయాపన లేని అంతిమ తీర్పు లోక్‌అదాలత్‌లోనే సాధ్యమవుతుందని సీనియర్ సివిల్ జడ్జి ఎం శోభ తెలిపారు. కావలి సబ్ కోర్టు ఆవరణంలో శనివారం జాతీయ లోక్‌అదాలత్ నిర్వహించారు. ఈ లోక్‌అదాలత్ ద్వారా సీనియర్ జడ్జి ఎం శోభ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. దాదాపు 1438 కేసులు పరిష్కరించారు. దాదాపు 57, 91, 579 రూపాయల నగదును పరిష్కరించారు. బ్యాంకు కేసులు పియల్‌సి ద్వారా 8లక్షల రూపాయలు రికవరి చేసినట్లు న్యాయమూర్తి యం.శోభ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. లోక్‌అదాలత్‌లో అంతిమతీర్పు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇరుపార్టిల వారు సమన్యాయం పొందవచ్చునన్నారు. సివిల్, క్రిమినల్ కేసులు, చెక్‌బౌన్స్ కేసులు అన్ని కలిపి 1438 కేసులు పరిష్కారానికి నోచుకున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఇ.సుధాకర్, అడిషనల్ జ్యూడిషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ విక్రమసింహులు పాల్గొని కేసులు పరిష్కరించారు. ఎపిపి మృదుల, కావలి న్యాయవాద సంఘం అధ్యక్షుడు కె సురేంద్రరెడ్డి, కార్యదర్శి ఎం.జయప్రకాష్, న్యాయవాదులు ఎ ప్రసాదరెడ్డి, జి మాల్యాద్రి, యస్‌యక్స్ కెనడి, పివి శివప్రసాద్‌రెడ్డి, కలీమ్ రోజ్‌దార్, వై వెంకటేశ్వర్లు, ప్రసన్నకుమార్, ఐ సాయిప్రసాద్, పివి రమణారెడ్డి, యన్‌యస్ కిరణ్, శ్రీదేవి, జి మనోరమ, జూనియర్ న్యాయవాదులు లోక్ అదాలత్‌మాలకొండారెడ్డి, పోలీసులు, కోర్టు సిబ్బంది, వివిధ బ్యాంకులవారు, కక్షిదారులు పాల్గొన్నారు.

## భారీ స్థాయిలో అన్నదానం



**కోవూరు, సెప్టెంబరు 14 ప్రభాతవార్త** : కోవూరు మండలంలోని పెద్ద పడుగుపాడులోని కేఆర్ నగర్ ప్రాంతంలో కేఆర్‌ఆర్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాన్ని ఆ కమిటీ ఆహ్వానం మేరకు శనివారం జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లురెడ్డి ప్రత్యేకంగా దర్శించి అక్కడ నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 21 సంవత్సరాలుగా కేఆర్‌ఆర్ యూత్ ఆధ్వర్యంలో వినాయక చవితి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారన్నారు. ఇందుకు కేఆర్‌ఆర్ యూత్ సభ్యులను ప్రత్యేకంగా అభినందిస్తున్నామన్నారు. అనంతరం ఆయన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి ఈ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న గొట్టిగుండాల మహేష్‌రెడ్డి వారి మిత్రబృందానికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు కె. సుధాకర్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు సునీల్‌రెడ్డి, కె. మల్లికార్జున, విజయ్, మురళి, నరసింహ, మురళీకృష్ణారెడ్డి, శివకృష్ణ, తదితరులు ఉన్నారు.

## మెగా జాబ్ మేళా విజయవంతం



**కోవూరు, సెప్టెంబరు 14 ప్రభా తవార్త :** జిల్లాలోని వీపీఆర్ కన్వె న్షన్‌లో కోవూరు ఎమ్మెల్యే వేమి రెడ్డి ప్రశాంతిరెడ్డి పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి సహకారంతో శనివారం నిర్వహిం చిన జాబ్ మేళా పూర్తిస్థాయిలో విజయవంతం అయింది. మొత్తం ఈ జాబ్‌మేళాలో 38 కంపెనీలు ప్రాతినిధ్యం వహించగా.. 3500 మంది ఈ జాబ్‌మేళాకు నమోదు చేసుకోవడం జరిగింది. ఈ జాబ్‌మేళాలో టెక్ మహేంద్ర, అమర్ రాజా, ఎంఆర్‌ఎఫ్ టైర్స్, రిలయన్స్ , అపోలో కంపెనీలకు సంబంధించిన ప్రతినిధులు ,పీఆర్‌వోలు హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన జాబ్‌మేళాలో ఎంపికైన యువతీ యువకులకు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, ఎంపి సోదరులు వేమిరెడ్డి కోటారెడ్డితో కలిసి 900 మంది ఉద్యోగ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ జాబ్‌మేళాలో ఉద్యోగ అవకాశం రాని వారు నిరుత్సాహ పడాల్సిన అవసరం లేదన్నారు. వీపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ జాబ్‌మేళా ప్రక్రియను ప్రతి మూడు నెలలకు ఒకసారి ఏర్పాటు చేసేలా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. తొలిసారిగా నిర్వహించిన ఈ జాబ్‌మేళాకు కోవూరు నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతీ యువకుల నుంచి మంచి స్పందన వచ్చిందని, కోవూరు ప్రాంత యువతకు ఉపాధి కల్పనకు ముందుకు వచ్చి జాబ్‌మేళాలో భాగస్వాములైన వివిధ కంపెనీ ప్రతినిధులకు ఈ సందర్భంగా ఆమె ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చొరవ ప్రభుత్వ సహకారంతో వీపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో త్వరలో స్కిల్ సెంటర్ ఏర్పాటు చేసి నిరుద్యోగ యువతకు మరింత శిక్షణ ఇచ్చి వారిలో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికి తీసేలా ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు.శనివారం నిర్వహించిన జాబ్ మేళాలలో 9 వందల మందికి నియామక పత్రాలు అందజేయడం జరిగిందని మిగిలిన 750 మంది పేర్లు షార్టు లిస్టులో పరిశీలనలో ఉన్నాయని వారంలోగా వారికి కూడా నియామక పత్రాలను అందజేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో దువ్వూరు కళ్యాణ్‌రెడ్డి,బెజవాడ వంశీకృష్ణారెడ్డి,హనీఫ్‌రెడ్డి, కృష్ణ చైతన్య, హరికుమార్‌రెడ్డి జాబ్‌మేళా కన్సల్టెంట్ సీఈవో అనూష, శ్రీసిటీ సీఈవో శ్రీనివాసులురెడ్డి, టాటా స్పైక్ ప్రతినిధి గణేష్, టెక్ మహేంద్ర హెచ్‌ఆర్ జగన్, ట్యాగ్ ప్రతినిధి మణికంఠ తదితరులు ఉన్నారు.

## గీతాంజలిలో ఘనంగా జాతీయ హిందీ దినోత్సవం



**కోవూరు, సెప్టెంబరు 14 ప్రభాతవార్త :** కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం జాతీయ భాష హిందీ దినోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల అనుబంధ రచ న క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన బహుమతి ప్రదాన సమావేశంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. సందీప్‌కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు జాతీయ భాష అయిన హిందీ చదవడం, రాయడం, మాట్లాడడం నేర్చుకోవాలన్నారు. జాతీయ సమైక్యత, సమగ్రత హిందీ భాష ద్వారానే సాధ్యమవుతుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని తమ కళాశాల హిందీ భాషను పెంపొందించేందుకు అనేక చర్యలు చేపడుతుందన్నారు. అనంతరం నిర్వహించిన వ్యాసరచన పోటీలో విజేతలకు బహుమతులను పంపిణీ చేశారు. కళాశాల హ్యాబీ క్లబ్ కన్వీనర్ డాక్టర్ టి. రవికుమార్, రచన క్లబ్ కన్వనర్ ఎంవీ కృష్ణయ్య, అధ్యాపకులు, విద్యార్థులు ఉన్నారు.

## సిఎం చంద్రబాబునాయుడు, మంత్రి కొల్లు రవీంద్ర చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన ఎక్సైజ్ శాఖ



**బుచ్చి సెప్టెంబర్ 3 ప్రభాతావార్త** బుచ్చిరెడ్డిపాళెం నగర పాలక పంచా యితీలోని ఎక్సైజ్ కార్యాలయంలో సిఎం చంద్రబాబునాయుడు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర చిత్రపటా లకు ఎక్సైజ్ శాఖ సిఐ యశోదరదేవి సిబ్బంది పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు గత ప్రభుత్వం ఎక్సైజ్ శాఖను గత ప్రభుత్వం సబ్‌లో కి మార్చిందని 75 శాతం సిబ్బంది సెబ్‌లోకి వెళ్ళి పోవడం జరిగిందని ఆమె తెలిపారు. కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే ఈవిషయాన్ని మంత్రి కొల్లు రవీంద్ర దృష్టికి తీసుకొని వెళ్ళగానే ఆయన స్పందించి ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకొని వెళ్లి ఎక్సైజ్ శాఖను పునరుద్దించారని అందుకు ఆమె వారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. వారు ఆయురారోగ్యాలతో బాగ వుండాలని కాంక్షించారు. ఈ సందర్భంగా ఆమె ప్రభుత్వానికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.ఈకార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

## అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

**లింగసముద్రం(కందుకూరు), సెప్టెంబర్ 14, ప్రభాతవార్త** మండలంలోని మొగలిచెర్ల గ్రామంలో శుక్రవారం రాత్రి గణేషన నవరాత్రుల కార్యక్రమంలో భాగంగా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. గ్రామస్తుల ఆహ్వానం మేరకు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు హాజరై విఘ్న వినాయకుడి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని భక్తులకు అన్నప్రసాదం వడ్డించారు. గ్రామస్తులంతా కలిసిమెలిసి కార్యక్రమం నిర్వహించడం పట్ల వారిని అభినందించారు. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వేముల గోపాలరావు, కందుకూరు మండల అధ్యక్షులు నార్నె రోశయ్య, ఇతర నాయకులు పాల్గొన్నారు.



## న్యాయవాది జయలక్ష్మిపై దాడిచేసిన వ్యక్తి అరెస్ట్

**కావలి, సెప్టెంబర్ 14 ప్రభాతవార్త** కావలి న్యాయవాది లింగాబత్తిన జయలక్ష్మిపై దాడిచేసిన కేసులో యస్‌కె ఖలీం అలియాస్ మున్నాను శనివారం అరెస్ట్ చేసినట్లు రూరల్ సిఐ జి రాజేశ్వరరావు తెలిపారు. కోర్టుకు హాజరుపరుచగా న్యాయమూర్తి రిమాండ్ ఇవ్వడంతో నెల్లూరు సెంట్రల్ జైలుకు పంపినట్లు పోలీసులు తెలిపారు.